RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 173 శుక్రవారం ఏప్రిల్ 18 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# అదనపు కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు...

# హుజూర్ నగర్ లో

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కు నూతనంగా మంజూరు అయిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తులు, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజన లతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్, జిల్లా ఎస్పీ నరసింహ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యాం కుమార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ, అతను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు గవర్నమెంట్ లీడర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



